# కోదాడలో పోలింగ్‌కు సర్వం సిద్ధం



కోదాడ టౌన్ : పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివెళ్తున్న సెక్టోరియల్ అధికారులు

కోదాడటౌన్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కోదాడ నియోజకవర్గంలో గురువారం నిర్వహించనున్న పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు. గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 296 పోలింగ్‌స్టేషన్లు ఉండగా 2,37,289మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 1,16,257పురుషులు, 1,21,017 మంది స్త్రీలు ఉండగా 15మంది ఇతరులు ఉన్నట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో 34మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 25రూట్లలో 1500 మంది సెక్టోరియల్ అధికారులు 60వాహనాల్లో పోలింగ్‌స్టేషన్లకు తరలివెళ్లారు. వీవీ ప్యాట్లు, ఈవీఎంలను అందించి కట్టుదిట్టమైన భద్రత చర్యల నడుమ పోలింగ్ బూత్‌లకు పంపించారు.

చిలుకూరు : మండలవ్యాప్తంగా గురువారం నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు బుధవారం సర్వం సిద్ధమైంది. పోలింగ్ సిబ్బంది ఈవీఎంలతో పోలింగ్‌స్టేషన్లకు చేరుకున్నారు. పోలీంగ్ కేంద్రాల్లో సిబ్బందికి, ఓటర్లకు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



చిలుకూరులోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఈవీఎంలతో పోలింగ్ సిబ్బంది



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ జగన్‌నాయక్

## బీఆర్‌ఎస్‌లో జోరుగా చేరికలు

మఠంపల్లి, నవంబర్ 29 : నియోజకవర్గంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో పలువురు చేరుతున్నారని జడ్పీటీసీ బాణోతు జగన్‌నాయక్ అన్నారు. మండలంలోని బిల్యానాయక్‌తండాకు చెందిన డీజె నాగులు బుధవారం ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా గుర్రంబోడు తండాలో బీఆర్‌ఎస్ నాయకుడు మూడావత్ రామారావునాయక్ సమక్షంలో పలువురు గ్రామస్తులు గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సైదిరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మూడావత్ కొండానాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్నిధానంలో మాలధారులకు అన్నదానం



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న దాతలు

కోదాడ రూరల్, నవంబర్ 29 : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల సన్నిధానంలో మాలధారులకు దాత కామసాని సైదులు, రేణుక దంపతులు బుధవారం అన్నదానం చేశారు. 450 మంది స్వాములు అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కామసాని అమూల్య, యశ్వంత్, నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, గడ్డం వెంకటసూర్యారెడ్డి, బర్మవత్ సీతారాంసింగ్, గురుస్వామి రంగారావు, కందిబండ మోహన్‌రావు, శ్రీను, మాలధారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు కట్టుదిట్టం

- మిర్యాలగూడ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 2.31లక్షల మంది ఓటర్లు
- సర్వం సిద్ధం చేసిన అధికారులు



డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల విధుల్లో రిటర్నింగ్ అధికారి చెన్నయ్య

మిర్యాలగూడ, నవంబర్ 29: మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి గురువారం జరుగనున్న పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణకు 264 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా వాటికి మిర్యాలగూడ పట్టనంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సామగ్రి, సిబ్బందిని తరలించారు. సామగ్రి పంపిణీని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 2,31,391 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళలు 1,17,455, పురుషులు 1,13,911 మంది, ట్రాన్స్‌జెండర్లు 25 మంది ఉన్నారు. 111 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 23 మంది వివిధ రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. నియోజకవర్గంలోని 178 బూత్‌లలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఉంటుందని, 42 పోలిగ్ బూత్‌లలో మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. 30 రూట్లలో 56 బస్సుల ద్వారా పోలింగ్ సామగ్రి, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ఉదయం 5.30 గంటలకు పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ఉంటుందని, ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఏజెంట్లు ఉదయం 5 గంటల వరకే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల వారు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా డబ్బు, మద్యం, ఇతర బహుమతుల పంపిణీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

### ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ కర్ణన్

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 576 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటి వద్ద పటిష్టమైన సాయుధ బలగాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఆయాఆ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 14వేల సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ రిటర్నింగ్ ఆఫీసర్ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి ఉన్నారు.



డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సామగ్రి సరిచూసుకుంటున్న సిబ్బంది



సామగ్రితో కేంద్రానికి వెళ్తున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I METTU SATHISH KUMAR S/o. RAMAIAH (OLD NAME) R/o. H.No.8-1-357, Kranthi Nagar Colony, Nalgonda Town and District. vide affidavit dated 23/11/2023 sworn before notary/ advocate BACHU VENKATARAMANA Changed my name METTU SATEESH KUMAR, S/o. Ramaiah (NEW NAME

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |